


# సారే జహాఁసే అచ్ఛా!

తిరుమలశ్రీ

**రాత్రి పది దాటింది. వార్డులోని పేషెంట్స్ అంతా నిద్రపోతున్నారు. ఆలోచనలనే గండు తుమ్మెదలు ఝుమ్మంటూ బుర్రలో రొదచేస్తున్న కారణంగా జయరాంకి మాత్రం నిద్ర రావడం లేదు. పైగా ఆ రోజు సాయంత్రమే అక్కడికి వచ్చాడేమో కొత్తచోటు కావడంవల్ల కూడా కంటి పైకి కునుకు రావడం లేదు.**

పోలీసుల దెబ్బలతో వొళ్ళంతా పచ్చి పుండులా వుంది. సలుపుతోంది. జ్వరంతో శరీరం సలసలా కాగిపోతోంది. నిద్రపడితే బావుండు ననుకుంటూ పక్కమీద దొర్లుతూ పాతికేళ్ళ జయరాం.

అంతలో ఎక్కణ్ణుంచో భావపూరితమైన మూలుగు అస్పష్టంగా వినిపించింది. కళ్ళు తెరిచి చెవులు రిక్కించాడు. వార్డులోని జీరో వాట్ బల్బు చీకటిని తరమలేకపోతున్నందున మనిషి కనిపించలేదుగానీ బరువైన మూలుగు మాత్రం నీరసంగా రాను రాను అధికమవుతోంది.

డ్యూటీ నర్సు వస్తుందేమోనని చూశాడు. పేషెంటు బాధ అంతకంతకూ అధికమవుతోందే గానీ నర్సు మాత్రం రూమ్‌లోంచి బయటపడడం లేదు. బహుశా సుఖనిద్రలో సోలిపోయుంటుందనుకున్నాడు.

ప్రాణమొప్పక మెల్లగా పక్కమీంచి లేచి వెళ్ళి వార్డులో లైటు వేశాడు. మూలనున్న బెడ్‌మీంచి వస్తోంది మూలుగు.

అక్కడికి వెళ్ళాడు జయరాం. బెడ్‌మీది పేషెంటుని చూడగానే చిన్నగా వులిక్కిపడ్డాడు. ఆ పేషెంటు కూడా అతన్ని చూసి "భాబూ, నువ్వా!?" అన్నాడు సంభ్రమాశ్చర్యాలతో.

"మళ్ళీ పోలీసు లేడా? "

చిన్నగా నవ్వి తల పంకించాడు జయరాం అతని పక్కలో కూర్చుంటూ.

"నీ నటన అమోఘంగా వుంది, సీతయ్యా! కానీ, అర్ధరాత్రి మరీ ఇలా..... ఇతర రోగుల నిద్రను చెడగొట్టడం సబబుకాదేమో!" అన్నాడు చిన్నగా.

చటుక్కున జయరాం చేతులు పట్టుకున్నాడతను. నలభయ్ అయిదేళ్ళుంటాయి అతనికి. నల్లగా, బక్కపలచగా వుంటాడు.

"లేదు రాంబాబూ! ఇది నటన కాదు.." అంటూంటే అతని కళ్ళమ్మట నీళ్ళు కారాయి.

అతన్ని చూస్తూంటే గతం కన్నుల ముందు కదిలింది జయరాంకి.

మొదటిసారిగా ఏడాదిక్రితం వైజాగ్‌లోని ఓ ప్రభుత్వాసుపత్రిలో పరిచయమయింది సీతయ్యతో జయరాంకి. మెడికల్ వార్డ్‌లో తన



# పవిత్ర జీవితాన్ని గడుపుతున్నా!

***మల్లికా! సెక్సీ పాత్రల్లో నిన్నే ఎందుకు తీసుకుంటారు?***

నాతో పాటు చాలా మంది చేస్తున్నారు. కావాలంటే థియేటర్లకెళ్ళి చూడండి.

***అలాంటి పాత్రలో చేయడానికి మిగతా వారు పెద్ద మొత్తంలో అడిగితే నువ్వు మాత్రం తక్కువ రేటుకే వేస్తావని...?***

అందుబాటులో ఉండడం కూడా చీప్‌గా ఉన్నట్టేనా?

***చాలామందితో ఎఫైర్లున్నాయని పుకార్లు? నువ్వేమంటావు?***

మీరు నమ్మండి! నమ్మకపోండి! మా అన్నతో తప్ప నేను మిగతా మగవాళ్ళతో అస్సలు క్లోజ్‌గా మాట్లాడను. సినిమాల్లో కనిపించే మల్లిక వేరు. నిజ జీవితంలో కనిపించే మల్లిక వేరు. నేను చాలా పవిత్రమైన జీవితం గడుపుతున్నా!

***ఎలాంటి భర్త కావాలనుకుంటున్నావు?***

భారత పురుషుడు నన్ను భరించలేడు. ఎందుకంటే నేను అలాంటి సెక్సీ పాత్రలు చేసివున్నాను. అందుకే విదేశీ పురుషుడే కావాలనుకుంటున్నా! **– షాజీ**

పక్క బెడ్‌మీదే వుండేవాడు సీతయ్యా. ఏదో తెలీని నొప్పంటూ అప్పుడప్పుడూ హడావుడి చేస్తూండేవాడు. డాక్టర్స్ అదేమిటో కనిపెట్టలేక వారం, రెండు వారాలపాటు ఏవేవో మందు లిచ్చి తరువాత డిశ్చార్జ్ చేసేస్తూండేవారు అతన్ని.

ఓ సినిమాహాలు దగ్గర టికెట్ల కోసం గంటలకొద్దీ క్యూలో నిలుచున్న జయరాం, థియేటర్ మేనేజర్ బ్లాక్‌లో టికెట్లు అమ్మించ డం చూసి ఆవేశంతో గొడవ పెట్టుకున్నాడు. దాంతో పోలీసులు అతన్ని అరెస్టు చేసి లాకప్‌లో పడేసి వొళ్ళంతా కుళ్ళబొడిచారు. అ విధంగా ఆ హాస్పిటల్లో తోడయ్యాడతను. ఆ విషయం అలకించి ఎంతో జాలి చెందాడు సీతయ్య.

ఆ తరువాత రెండోసారి విజయవాడలోని ప్రభుత్వాసుపత్రిలోనే కలుసుకున్నాడు జయ రాం, సీతయ్యను. అప్పుడూ ఏదో తెలీని నొప్పి తోనే బాధపడుతున్నాడతను.

విజయవాడలో ఏదో ఇంటర్వ్యూకి వెళ్ళిన జయరాం సాయంకాం వీధిలో తిరుగుతూంటే, ఒకచోట జంతికలమ్ముకునే జంగిడీ వాడిపైన మామూలు ఇవ్వలేదని పోలీసు దౌర్జన్యం చేస్తుంటే, వాడి కష్టార్జితాన్ని పోలీసు కైవసం చేసుకుంటూంటే, చూస్తూ వూరుకోలేక పోయాడు జయరాం. ఫలితంగా ఫేక్ కేస్ బనా యించి అరెస్ట్ చేసి లాకప్‌లో పడేశారు పోలీ సులు. ఆ రాత్రంతా పోలీసులు వంతులవారీగా కొట్టిన దెబ్బలతో మర్నాడు ప్రభుత్వాసుపత్రిలో ఇన్ పేషెంట్ అవ్వాల్సి వచ్చింది అతను. అదే వార్డులో సీతయ్య కూడా వుండడంతో ఆప్యాయంగా పలుకరించి, విషయం తెలుసు కుని సానుభూతి చూపాడు.

మూణ్ణెల్ల క్రితం ఎందుకో కాకినాడ వెళ్ళిన జయరాం, అకలి తీర్చుకునేందుకు విధిలేక వొళ్ళమ్ముకుంటున్న ఓ అభాగ్యురాల్ని దబా యించి ఆమె సంపాదనను దొచుకుంటున్న పోలీసులపైన తిరగబడడం జరిగింది. అంతే మళ్ళీ 'హార్డ్‌కోర్' నక్సలైట్ అయిపోయాడతను. డ్యూటీలో వున్న పోలీసుల్ని ఎటాక్ చేశాడంటూ లాకప్‌లో పడేసి లాఠీలకు పని చెప్పారు. ఫలితంగా గవర్నమెంటు జనరల్ హాస్పిటల్లో బెడ్‌మీదికి చేరాడు.

అప్పుడూ అదే వార్డులో దర్శనమిచ్చిడు సీతయ్య వార్డ్ మేట్‌గా. జయరాం గాథ విని మిక్కిలి విచారించాడు. ఉడుకు రక్తంతో ఉప ద్రవాలు కొనితెచ్చుకుంటున్నాడని వాపో యాడు.

అ సందర్భంలోనే అడిగాడు అతన్ని జయరాం, "రాష్ట్రంలోని ఆసుపత్రులన్నిటి లోనూ నువ్వే కనిపిస్తునానవ్, నీ మాయ రోగ మేమిటో ఇప్పటికైనా అంతుపట్టిందా?' అని.

సీతయ్య నవ్వి ఇలా అన్నాడు – 'నువ్వు ఆత్మీయుడిలా అనిపిస్తున్నావ్. అందుకే అసలు రహస్యం నీతో చెప్పేస్తున్నాడు. నిజానికి నాది ఆకలి జబ్బు. ఇక పేషెంట్లకి ఆసుపత్రిలో ముప్పూటలా తిండిపెడతారని ఆలకించి, లేని రోగం సృష్టించుకుని నెలకో వూళ్ళో ప్రభు త్వాసుపత్రులలో ఎలాగో అడ్మిషన్ సంపాదించు కుని సాగినంత కాలం హాయిగా నడిపేస్తు న్నాను. అయినా మధ్య మధ్య పస్తులు తప్పడం లేదు.'

జయరాం తెల్లబోయి 'ఎంత మోసం' అన్నాడు.

'ఆకలి బాధ ఏమయినా చేయిస్తుంది బాబూ! అయినా ప్రభుత్వాన్నే మోసగిస్తున్నాను. అదీ పట్టెడు మెతుకుల కోసం. అందువల్ల ఎవ రికీ కష్టం లేదు' అన్నాడతను సమర్థించు కుంటూ.

ప్రభుత్వాన్నీ మోసగించడమంటే ప్రజల్ని మోసగించడమేనని చెప్పాలనిపించింది జయ రాంకి. కానీ చెప్పలేదు. 'ఏ జబ్బూ లేకుండా మందులు మింగితే ప్రమాదం కాదూ?' అనడిగాడు విస్తుపోతూ.

'ఇచ్చిన మందులు నేను మింగితేకదా! మింగినట్టు నటిస్తున్నానంతే' అన్న జవాబు విని, 'అదొక నష్టమా?' అనుకున్నాడు జయ రాం.

ఆ తరువాత మళ్ళీ ఇదే కలవడం రాజ మండ్రి పెద్దాసుపత్రిలో.

ఏదో పనిమీద రాజమండ్రి వెళ్ళిన జయరాం, గోదావరి వొడ్డుకు షికారుకు వెళితే అక్కడ పోలీసులు ఎందుకో ఎవరో ముసలాణ్ణి చితకబాదుతుంటే అడ్డుకున్నాడు. అందువల్ల అతన్ని ఉగ్రవాదిగా ముద్రవేసి లాకప్‌లో పెట్టి చిదగ్గొట్టిన కారణంగా జ్వరం వచ్చి హాస్పిటల్ పాలయ్యాడు.

నీరసంతో నోట్లోంచి మాట రాకుండా వున్న సీతయ్యను చూసి, "ఏమిటీ మరీ సహ జంగా నటించేస్తున్నావ్?" అన్నాడు జయరాం నవ్వుతూ.

బాధగా చూశాడు సీతయ్య. "ఇన్నాళ్ళ నటనా ఈనాడు వాస్తవ రూపం దాల్చింది రాంబాబూ!" అంటూంటే వూపిరి అందడం లేదతనికి. మాట లోతైన నూతిలోంచి వస్తున్నట్లుంది.

అప్పుడు గమనించాడు జయరాం, సీతయ్యకు పెట్టబడిన సెలైన్ బాటిలూ, పక్కనే వున్న ఆక్సిజన్ సిలిండరూను.

"అరె! నిజంగానే నీకు జబ్బు చేసిందా! ఏమయింది సీతయ్యా?" అంటూ ఆత్రుతగా ప్రశ్నించాడు.

"ఏం చెప్పమంటావ్ బాబూ? మోసం, దగా ఎల్లకాలమూ పనిచేయవన్న సత్యం రుజువయింది. ఇక్కడికొచ్చి రెండు రోజులయి పోయింది. డిశ్చార్జ్ చేస్తారేమోనన్న భయంతో నొప్పి ఎక్కువయినట్లు నటించాను. అంతే! నా కడుపు కోసేశారు బాబూ! ఆపరేషనయ్యి మూడు రోజులయింది. ఒంట్లో రక్తం చాల లేదు. తినేది హాస్పిట్ తిండి కదా! బ్రతుకుతానన్న ఆశలేదు.." ఎలాగో గొంతు పెగల్చుకుని అస్పష్టంగా చెప్పాడు సీతయ్య.

నిర్ఘాంతపోయాడు జయరాం.

వార్డులో లైట్ చూసి కాబోలు నర్సు అక్కడికి వచ్చింది. నిద్రపోకుండా కబుర్లు చెప్పుకుంటున్నందుకు వాళ్ళను చీవాట్లు వేసి పడుకోమని కసిరి లైటార్పేసి వెళ్ళిపోయింది.

పడుకున్నాడన్నమాటేగానీ జయరాంకి కంటిపైకి కునుకు రావడం లేదు. సీతయ్య విచిత్ర జీవితాన్ని గూర్చిన ఆలోచనలే అతన్ని కలచివేయ సాగాయి.

పొట్లకోసం ఎన్ని పాట్లు? పెళ్ళాం, పిల్లా కళ్ళముందే ఆకలితో చచ్చిపోయిన కారణంగా సీతయ్యకు నా అనేవారు కరువయ్యారట. కష్ట పడతామంటే పనిచ్చేవారు లేక, ఆకలి బాధకు తట్టుకోలేక కడుపు నింపుకోవడానికి ఆ కొత్త పద్ధతి అవలంభించాడట. వీలయినన్ని రోజులు ప్రభుత్వం మీద పడి తినడమూ, మిగిలిన రోజులు పస్తులు పడుకోవడమూ అతనికల వాటయిపోయిందట!

ఎప్పుడు నిద్రపట్టిందో తెలీదు అప్పటి కింకా సీతయ్య మూలుగు వినవస్తూనే వుంది. మరణవేదన పడుతున్నవాడిలా.

జయరాం ఉదయం నిద్ర లేచేసరికి ఆలస్యమయింది. అతను లేచేసరికి సీతయ్య బెడ్ ఖాళీగా వుంది. అతను ఆ లోకంలోనే లేడని ఆలకించి స్థాణువయ్యాడు జయరాం.

సీతయ్య పోయాడు.

ఆకలి జబ్బుకు మందు ఆసుపత్రి అనుకున్న సీతయ్యను అదే కాటు వేసింది. అవసరం లేని ఆపరేషన్ మూలంగా చనిపోయాడతను. ఇక ఏ ఆసుపత్రిలోనూ కనిపించడు. లేని జబ్బును నటించవలసిన అగత్యం ఇక లేదతనికి.

'బ్రతుకుతానన్న ఆశలేదు బాబూ' అన్న సీతయ్య పలుకులు చెవులలో మ్రోగుతూంటే, అతని దైన్యం వదనం, బేల చూపులు కన్నుల ముందు కదలాడాయి జయరాంకి.

అభాగ్యుల జీవితాలు అలా అంతం కావలసిందేనా?

సీతయ్య మరణానికి కారకులెవరు?

ఆకలా? అత్యాశా?

ప్రభుత్వమా? వ్యవస్థా?

ఎవరు? ఎవరు? ఎవరు?

అన్న ప్రశ్నలు అతని బుర్రలో సుళ్ళు తిరిగాయి.

అంతలోనే

బయట ఎక్కణ్ణుంచో

'సారే జహాసే అచ్చా..

హిందుస్థాన్ హమారా.. హమారా'

అన్న పాట రేడియోలో వినవచ్చింది.

అది ఆలకించిన జయరాం ఏదో గొణుక్కుంటూ కసిగా పళ్ళు కొరుక్కున్నాడు. ✵


అఖిల భారత ఆర్య వైశ్య మహిళా మహాసభ మరియు
ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ్ వారి
సంయుక్త ఆధ్వర్యంలో

**స్పైన్ ఫ్రాక్చర్**

డా. మద్దుల సత్యనారాయణగారిచే 'స్పైన్ ఫ్రాక్చర్' గల వారికి ఉచితముగా ఆపరేషన్ చేయబడును. కులమత భేదము లేకుండా, అవసరము గల పేషెంట్లు ఈ అవకాశము వినియోగించుకొనగలరు. మందులు ఉచితం. అవసరమగు కొన్ని మందులు పేషెంట్సు తీసుకొనవలయును.

డాక్టర్ అడ్రస్ :

**డా. మద్దుల సత్యనారాయణ**

ఎం.బి.బి.ఎస్., ఎమ్.ఎస్., ఎమ్.సి.హెచ్ (న్యూరో సర్జన్)

రామకృష్ణా నర్సింగ్‌హోం, దావణగిరి, పి.జె. ఎక్స్‌టెన్షన్

కర్ణాటక స్టేట్ : ఫోన్ : 234386 హాస్పటల్

సెల్ : : 9845262032

వివరాలకు

**కొల్లేపల్లి రత్నావతి,**

నేషనల్ సెక్రటరీ అండ్ స్టేట్ జనరల్ సెక్రటరీ

శ్రీ విశ్వేశ్వరా ఏజెన్సీస్, టి.నగర్, రాజమండ్రి,

ఫోన్ : 0883-2465583